అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళులు

విశాలాంధ్ర-విజయనగరం : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి కలెక్టర్ నాగలక్ష్మి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డి.ఆర్.ఓ అనిత, డి.ఆర్.డి.ఏ పి.డి కల్యాణ చక్రవర్తి, డి.సి.హెచ్.ఎస్. డా.గౌరి శంకర రావు, జిల్లా బిసి సంక్షేమ అధికారి కె. సందీప్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ దేవ్ ప్రసాద్, పాల్గొన్నారు.

ఓటర్ల సవరణపై ప్రత్యేక దృష్టి సారించాలి

విశాలాంధ్ర-వేపాడ: గ్రామాలకు సంబంధించి ఓటర్ లిస్టుపై బూతు లెవెల్ లో గల ఓటర్ జాబితాలోని ఓటర్ సవరణపై ప్రత్యేక దృష్టి సారించాలని శృంగవరపుకోట నియోజకవర్గ ఎలక్ట్రో రిజిస్ట్రేషన్ అధికారి బి. సుదర్శన్ దొర మండల అధికారులకు ఆదేశించారు. మండల కేంద్రమైన వేపాడ తాహసిల్దార్ కార్యాలయానికి ఓటర్ల జాబితా పరిశీలనకు వచ్చిన ఆయన విలేకరులతోమాట్లాడారు.ఓటర్ జాబితాలను సవరణ చేర్పులు మార్పులు తొలగింపులపై ప్రత్యేక దృష్టి సారించాలని, రెండు చోట్ల ఉన్న ఓటర్ కు నోటీసులు జారీ చేసి ఒక దగ్గర ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే ఈనెల 17నకు పూర్తి ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కే.ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల్లో ఓటరు దరఖాస్తుల పరిశీలన పూర్తికావాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులు, మార్పుల కోసం వచ్చిన ధరఖాస్తుల పరిశీలన మూడు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. నకిలీ ఓటర్లు, మరణించిన వారు పేర్లు లేకుండా ఖచ్చితమైన జాబితాలను తయారు చేయాలని ఆదేశించారు. ఈ మూడు రోజులూ ఫారమ్ 6,7,8 పరిశీలనపైనే ప్రధానంగా దృష్టి పెట్టి 18వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. వివిధ నియోజకవర్గాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులతో కలెక్టరేట్ నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చేర్పులు, తొలగింపులు, మార్పులకోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన నోటీసులు ఇచ్చి, గడువు అనంతరం వాటిపై ఈ నెల 26లోగా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దరఖాస్తులకు జతచేసిన సంబంధిత పత్రాలను సైతం క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అలాగే జాబితాల్లో మార్పులకు అనుగుణంగా ఇపి రేషియో, జెండర్ రేషియోలను అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. కొత్తగా వచ్చిన యువ ఓటర్ల ధరఖాస్తుల సంఖ్య ఎక్కువగా ఉందని, వారి దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి అవసరమైన అన్ని వివరాలను నమోదు చేయాలని సూచించారు. రికార్డుల్లో వివరాలన్నీ పక్కాగా నమోదు కావాలని స్పష్టం చేశారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ పరిధిలో నకిలీలు, మరణించిన ఓటర్ల పేర్లు ఒక్కటి కూడా ఉండకూడదని ఆదేశించారు. ఈ మేరకు ఆయా పోలింగ్ బూత్ అధికారుల నుంచి ధృవీకరణ పత్రాన్ని కూడా తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, ఇఆర్‌ఓలు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ -1,2 ఉద్యోగాల సంఖ్యను పెంచి నియామక నోటిఫికేషన్ ఇవ్వాలని ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న, తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి విజయనగరం కాకాని సునీల్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఉన్న గంటి ప్రసాదం స్మారక భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక ఏళ్ల నుండి ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కోసం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వ ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని. అయితే అభ్యర్థుల వయోపరిమితి మించిపోతున్నందున ఏపీపీఎస్సీ నోటిఫికేషన్‌లో వయోపరిమితుని 42 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలకు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల లెక్చరర్ పోస్టులకు ఏపీ సెట్ పరీక్షలను వెంటనే నిర్వహించాలని కోరారు. అన్ని ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరు సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ రాలేదని ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ చిన్నారావు ఎం గణేష్ ఎం వాసు. తెలుగు యువత నాయకులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

- అంగనవాడి సెంటర్ల తాళాలు పగలగొట్టించడం సరైన పద్ధతి కాదు

- ఏఐటీయూసీ, సీఐటీయూ నేతలు

- సమస్య పరిష్కారానికై మండల తహశీల్దారుకి అంగన్వాడీలు వినతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: తమ సమస్యలను పరిష్కరించాలనే డిమాండిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు తహశీల్దార్ డి.శ్రీనివాసరావుకి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా జనసేన పార్టీ ఏపీగిరిజన సంఘం మద్దతు ఇచ్చింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ నేత వి.మాణిక్యం, సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం జఠిలం చేస్తోందని, తాళాలు పగలగొట్టి సెంటర్లు తెరవాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడాన్ని తప్పు బట్టారు. ఇక సచివాలయం ఉద్యోగులు అది మా బాధ్యత కాదు అదనపు పనులు మాకు అప్పగించవద్దు అంటూన్నారని గుర్తు చేశారు. అంగనవాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి సెంటర్లో ఉన్న సరుకు ఎంతుందో లెక్క చూసుకొని రికార్డుల్లో నమోదు చేయడం, సెంటర్లలో ఎంతమంది మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారో వారందరి ఇళ్లకు వెళ్లికు వెళ్లి సెంటర్లకి తీసుకురావాలని, వారందరికీ తొమ్మిది నుంచి 12 గంటల వరకు సెంటర్లలో కూర్చుండబెట్టి తిండి పెట్టి పిల్లలను చక్కగా చూసుకోవాలనే ఆదేశాలను ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. మరోపక్క అంగన్వాడీలను బెదిరింపు చర్యలకు దిగుతూ సమ్మెలో ఉన్న వర్కర్లందరినీ తొలగిస్తాం.. కొత్తవారిని పెట్టుకుంటామనడాన్ని తప్పుబట్టారు. సమస్యలు పరిష్కరించండయ్యా అంటే తొలగిస్తామని అనడం ఎంతవరకు కరెక్ట్ ఇలా కార్మికుల పట్ల కర్కస్యంగా వ్యవహరించిన పాలక ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చెలికాని ముత్యాలు, అంగన్వాడీ సీఐటీయూ నేతలు డి శ్యామల, డీ జయలక్ష్మి, ఏఐటీయూసీ నాయకులు బి.సుశీల, ఈ కార్యక్రమానికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం డివిజన్ నాయకులు జరతా గౌరీష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంప కృష్ణ తన బృందంతో వచ్చి అంగన్వాడీల సమ్మెకు మద్దతు ఇచ్చారు.

వీలుపర్తి ఎస్సీ కాలనీలో దాహం కేకలు

ఇంటింటి కొళాయిలున్నా తాగునీటి సరఫరా సున్నా

కల్లాలకు వ్యవసాయానికి తరలిపోతున్న నీరు

అవస్థలు పడుతున్న వీలుపర్తి ఎస్సీ కాలనీ మహిళలు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వీలుపర్తి ఎస్సీ కాలనీలో సుమారు రెండునెలలుగా తాగునీటి సరఫరా సక్రమంగా జరగకపోవడంతో గ్రామంలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. ఇంటింటి కొళాయిలున్నా ఎస్సీ కాలనీలోని సుమారు 40 ఇళ్లకు తాగునీటి సరఫరా జరగడం లేదని గ్రామానికి చెందిన మహిళలు కొట్యాడ మహాలక్ష్మి, గరుగుబిల్లి సన్యాసమ్మ, గుమ్మాల దేముడమ్మ, పొట్నూరు నారాయణమ్మ, ఆతవ కొండమ్మ, గుమ్మాల శాంతి తదితరులు ఆందోళన వ్యక్తం చేసారు. ఎస్సీ కాలనీలోని జామి కృష్ణమ్మ ఇంటి వద్ద, ప్రభుత్వ పాఠశాల వద్ద మాత్రమే తాగునీరు సరఫరా జరుగుతోందన్నారు. అలాగే ఎస్సీ కాలనీ చుట్టుపక్కల ఉన్న కల్లాలకు, కల్లాల నుంచి వ్యవసాయ పొలానికి తాగునీటిని సరఫరా పుష్కలంగా జరగడం వల్లే ఎస్సీ కాలనీకీ చుక్క నీరు కూడా రావడం లేదని మహిళలు వాపోయారు. అందుబాటులో రక్షిత మంచినీటి పథకం ఉన్నా త్రాగునీటిని వేరే అవసరాలకు తరలించడం వల్లే తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదని మహిళలు వాపోయారు. కాలనీలోని 40 కుటుంబాలు జామి కృష్ణమ్మ ఇంటివద్దకు, లేదా స్కూలు వద్దకు వెళ్లి తాగునీటిని తెచ్చుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. అధికారులకు, పంచాయతీ పాలకులకు ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఎస్సీకాలనీలో త్రాగునీటి సమస్య ను పరిష్కరించాలని కోరారు. అలాగే కల్లాలకు, వ్యవసాయానికి తాగునీరు మళ్ళించకుండా తగుచర్యలు తీసుకోవాలని వీలుపర్తి ఎస్సీ కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-గుర్ల : మండలంలోని తెట్టింగి, వల్లపురం రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు, వైసిపి పలాస పరిశీలకులు కె.వి సూర్యనారాయణ రాజు, జడ్పిటిసి శీర అప్పలనాయుడు, శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులు చేతులు మోసపోకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి. రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యానికి అవసరమైన గోను సంచులు, రవాణా చార్జీలను రైతులు ముందు భరిస్తే, ఆ మొత్తాన్ని తిరిగి ప్రభుత్వం రైతులకు బ్యాంక్ ఖాతాలో జమ చేస్తుందన్నారు. కార్యక్రమంలో తెట్టింగి సొసైటీ చైర్మన్ రవిబాబు, సీఈవో రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామినాయుడు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధుసూదన్ రావు, జమ్ము లచ్చన్న, వ్యవసాయ శాఖ అధికారి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సమ్మెకు జనసేన మద్దతు

విశాలాంధ్ర-గజపతినగరం : అంగన్వాడి అక్క చెల్లెమ్మలకు అండగా జనసేన పార్టీ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని అంగన్వాడీల సమ్మెకు సంఘీభావంగా గజపతినగరం మాజీ మంత్రి జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల సభ్యులు పడాల అరుణ శుక్రవారం వెళ్లి సంఘీభావ సభలో పాల్గొని అంగన్వాడీల డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాథ రావు మామిడి దుర్గాప్రసాద్ ఐటి కోఆర్డినేటర్ అగురు వినోద్ కుమార్ ఎస్ ప్రవీణ్ నడుపూరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనాలను

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రారంభం

ఆరోగ్యశ్రీ కింద 25 లక్షలు రూపాయలు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం చెల్లాపురం పంచాయతీలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతుభరోసా, వెల్నెస్ కేంద్రాలను శుక్రవారం నాడు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు స్థానిక నేతలుతో కలిసి ప్రారంభించారు. అనంతరం చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు, రైతులు ముంగిటకే సేవలు అందించాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం సచివాలయం, రైతుభరోసా కేంద్రాలును ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయం, రైతు భరోసా, వెల్నెస్ కేంద్రాలను సద్విని యోగం చేసుకో వాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ బి రత్నం, పంచాయతీ రాజ్ ఏఇ హరికృష్ణ, వైసీపీ నాయకులు టి వేణు గోపాలరావు, కె వెంకటరావు, బి నరేష్, ఎస్ శ్రీనివాసరావు, పల్లె కృష్ణమూర్తి. కెనాగేశ్వరరావు, వైద్యాధికారి అనిల్ రెడ్డి,సర్పంచ్ లు, ఎంపిటిసి లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నాల్గవ రోజుకొనసాగిన అంగన్వాడి సమ్మె

టీడీపీ, సిపిఐ, జనసేన, ఆమ్ ఆద్మీ పార్టీలు, రైతు సంఘం మద్దతు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న సమ్మె 4వ రోజుకు చేరింది. ప్రభుత్వం ఎంపీడీవోల ద్వారా ఎమ్మెస్ కేలను , వాలంటీర్లను ఉపయోగించి సెంటర్ల తాళాలను బద్దల కొట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని యూనియన్ జిల్లా అధ్యక్షులు పైడిరాజు, సిటూ జిల్లా కార్యదర్శి జగన్మోహన్రావు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయాన్ని ఖండిస్తూ శుక్రవారం కలెక్టరేట్ వద్ద ఎర్ర చీరలు ధరించి కళ్ళకు గంతలు కట్టుకుని మోకాళ్ల పై నిరసన వ్యక్తంచేశారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు మీసాల గీత, సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, మాజీ మంత్రి జనసేన పార్టీ నాయకులు పడాల అరుణ, రాష్ట్ర కార్యదర్శి పాలవలస యశస్విని, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు దయానంద్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలనే అమలుచేయాలని అంగన్వాడి కార్యకర్తలు పోరాడుతున్నారని, వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఎంపీడీవోల ద్వారా వాలంటీర్లను ప్రయోగించే తాళాలు బద్దలు కొట్టడం అత్యంత దుర్మార్గమని, రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మీరు చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని బలపరుస్తున్నామని, విజయం సాధించేంతవరకు మీ వెంట ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో విశాలాక్షి, శివలక్ష్మి, మంగ లక్ష్మి ,ప్రసన్న, లలిత, జయ ,ఈశ్వరమ్మ, సరస్వతి, పార్వతి ,రత్న తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ప్రత్యేకాధికారి

విశాలాంధ్ర-జామి: మండలంలోని రామభద్రపురం పంచాయితీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఎస్‌కోట నియోజకవర్గ ఓటర్ల చేర్పులు, మార్పుల ప్రత్యేకాధికారి పిఎన్‌వి.లక్ష్మీనారాయణ శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలన అనంతరం బిఎల్‌వోలకు ఆయన మాట్లాడారు.చేర్పులు, మార్పులతోపాటు ఇతర అంశాలకు సంభందించిన వివరాలను బిఎల్‌వోలు వివరించారు. మండలంలోని పోలింగ్ కేంద్రాల వివరాలను తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్ ప్రత్యేకాధికారికి వివరించారు. ఓట్లు చేర్పుల సమయంలోనూ, తొలగింపుల సమయంలోనూ బిఎల్‌వోలు అత్యంత జాగ్రత్తగా పరిశీలన చేయాలని సూచించారు. తొలగింపు విషయంలో తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలలో నీటి కొరత

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కవిరాయనివలస సీతారాంపురం గ్రామంలో ఉన్న ఉన్నతపాఠశాల చుట్టూ పారిశుద్ధ్య లోపం, విద్యార్థులకు మంచినీటి కొరత. స్కూల్ లో ఉన్న బోరు పోయి గత 3-4 నెలలు గా నీరు రావడం లేదని, భోజనం చేసేటప్పుడు చిన్నారులు చేతులు కడుకున్నెందుకు నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఆ స్కూల్ లో పనిచేస్తున్న హెల్పర్ దూరం నుంచి వీధి కుళాయిలు దగ్గర బిందుతో స్కూల్ కు మోస్తున్నను అని, బోరు బాగు చెయ్యక పోవడం తో మాకు ఇదే పరిస్థితి అని హెల్పర్ చెప్తున్నారు. ఈ సమస్యపై ఉన్నత అధికారులు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని హెల్పర్, విద్యార్థులు చెప్తున్నారు.ఇప్పటికయినా ఈ సమస్య పరిష్కరించాలి అని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

అంటిపేట- కోమటిపల్లి బిటి రోడ్డుకు ఎమ్మెల్యే జోగారావు శంకుస్థాపన

విశాలాంధ్ర-సీతానగరం: వైఎస్సార్సీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమపథకాలు అమలకు ఎనలేని ప్రాధాన్యతనిస్తూ గడచిన నాలుగేళ్లలో నియోజక వర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే అలజింగి జోగారావు తెలిపారు.శుక్రవారం మండలంలోని అంటిపేట- కోమటిపల్లి గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు.5.7కిలో మీటర్ల దూరం గల రోడ్డు నిర్మాణానికి 3కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని గుత్తేదారుని కోరారు.ప్రభుత్వ అభివృద్ధిని గుర్తించి రానున్న ఎన్నికలలో వైఎస్సార్సీపీ విజయంకోసం అంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.తాము ఎన్నోఏళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనచేసిన ఎమ్మెల్యే జోగారావును అంటిపేట, వెంకటపురం, బుచ్చెమ్మపేట పెద్దలు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, సర్పంచ్ బొంగు తిరుపతిరావు, ఎంపీటీసీ ఎస్ తిరుపతిరావు, మాజీ జెడ్పీటీసీ కృష్ణం నాయుడు, మాజీసర్పంచ్ సిరికి మహేష్, వెలమల దానబాబు, అప్పయ్యమ్మ, పోల ఈశ్వరనారాయణ, కొట్నాన రత్నాకర్,ఆర్వీ పార్థసారథి, వెంకటప్పలనాయుడు, శ్రీనివాసరావు, బుడితి గౌరునాయుడు, బుడితి ముకుంద,కురమాన శ్రీనివాసరావు, రమేష్,ఎస్ కిరణ్‌కుమార్, చింతాడ కృష్ణ, దాసరి సింహాచలం, దాసు, లక్ష్మణరావు, వెంకట రమణ,గోపాల్,సచివాలయం సిబ్బంది,కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు అభిమానులు, వాలంటీర్లు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాలిక మృతిపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలి

ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు



విశాలాంధ్ర-బెలగాం: గుమ్మలక్ష్మిపురం గిరిజన సంక్షేమ పాఠశాలలో మూర్ఛ వ్యాధి తో మరణించిన విద్యార్థిని బిడ్డిక సీత(11) ఘటనపై ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీత మృతి చెందటం బాధాకరం అన్నారు. ఘటన గురించి తెలియగానే చైర్మన్ అధికారులను ఆరా తీశారు. పాఠశాలకు దగ్గరగా మెరుగైన వైద్య సేవలు ఉండి కూడా ఇలాంటి సంఘటనలు జరగటం విచారకరం అన్నారు. ఈ సంఘటనపై వెంటనే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

జెడ్పీ పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్



విశాలాంధ్ర-మక్కువ : మండలంలో మక్కువ మండల జిల్లా పరిషత్ఉన్నతపాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు మండలంలో గల వివిధ పాఠశాలల నుండి విద్యార్థు లు ఉపాధ్యాయులు వారు తయారీ చేసిన ప్రాజెక్టులను తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ 1 పెంట సత్యనారాయణ ఎంఈఓ 2 శ్యాంసుందర్రావు జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం హేమలత ఇన్చార్జి ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు టీచర్స్ ప్రాజెక్టులో ఏపీ మోడల్ స్కూల్ ఈ నాగమణి అలాగే స్టూడెంట్స్ ప్రాజెక్టుగా పి భువన కృతి జడ్పీహెచ్ స్కూల్ గ్రూప్ ప్రాజెక్టుగా ఏ హాసిని కేజీబీవీ కాశీపట్నం విద్యార్థిని చేసిన ప్రాజెక్టులు అందరిని ఆకట్టుకున్నాయి ప్రాజెక్టులు చూసినటువంటి వైఎస్ఆర్ సీపీ నాయకులు మావిడి రంగు నాయుడు పిల్లలు చేసిన ప్రాజెక్టును చూసి హర్షం వ్యక్తం చేశారు మూడు ప్రాజెక్టులు మండల స్థాయిలో ఎంపిక చేసిన జిల్లా స్థాయిలో జరిగే జిల్లా స్థాయి ఎగ్జిబిషన్ తేదీ 23 .12.2023 దిన డివిఎంఎం హై స్కూల్ పార్వతీపురంలో ఈ మూడు ప్రాజెక్టులు మరల తీసుకొని వెళ్లాలని మండల విద్యాశాఖ అధికారులను వన్ అండ్ టు కోరడమైంది.

కరువు, తుఫానును జాతీయ విపత్తుగా గుర్తించి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-పార్వతీపురం/ బెలగాం/కురుపాం: కరువు,మిచౌంగ్ తుఫానును జాతీయ విపత్తుగా పరిగణించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎఫ్‌సిఐ నిబంధనలను సడలించి ప్రభుత్వమే ధాన్యం సేకరణ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోరంగి మన్మధరావు డిమాండ్ చేశారు. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసిన అనంతరం జాయింట్ కలెక్టర్ గోవిందరావు కు మెమోరాండాన్ని అందజేసారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... మిచౌంగ్ తుఫాను ప్రభావం తీవ్రత వల్ల జిల్లాలో ఏకధాటిగా మూడురోజుల పాటు కురిసిన చినుకులవల్ల కోసిన వరిచేలు, కుప్పలు తడిసిపోయాయన్నారు. కొన్నిచోట్ల ధాన్యం మొలకలు వచ్చాయని, ధాన్యం రంగు మారడంతో మిల్లర్లు రంగుమారిన ధాన్యం బూచి చూపి రైతులు నుంచి దోపిడీచేస్తున్నారని తెలిపారు. కనుక ప్రభుత్వం తక్షణమే తుఫానును జాతీయ విపత్తుగా గుర్తించి ఎఫ్‌సిఐ వారి నిబంధనలను సడలించి రైతుల నుండి పండిన ధాన్యాన్ని అంతటినీ నేరుగా ప్రభుత్వంమే ధాన్యం సేకరణ చేసి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. జిల్లా యంత్రాంగం నామమాత్రంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించమని చెప్పడమే తప్ప ఆచరణలో ధాన్యం సేకరణ కావలసిన ప్రక్రియ వేగవంతం కావడం లేదన్నారు.బ్యాంకు గ్యారంటీలు లేక ధాన్యం కొనుగోలు నత్తనడక నడుస్తోందన్నారు. గోనె సంచులు కూడా లేక పోవడంతో రైతులు మార్కెట్ లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. రైతు భరోసా కేంద్రాల కూడా అలంకరణ ప్రాయంగా ఉన్నాయని తెలిపారు. ప్రభు త్వం రక రకాల విధానాలవల్ల ధాన్యాన్ని దళారులకు ఇస్తున్నట్లు పలువురు రైతులు చెప్పారని తెలిపారు. రైతులు దళారులకు సగం రేటుకు ధాన్యాన్ని అమ్ముకునే స్థితి అన్నిచోట్ల కనిపిస్తుందని తెలిపారు. కనుక ప్రభుత్వం తుఫానును జాతీయ విపత్తుగా గుర్తించి సంబంధం లేకుండా రైతుల నుండి సేకరించి చేయాలని కోరుతూ ఈనెల 16న శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏపీ రైతు సంఘం ఆందోళన చేస్తుందన్నారు. తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి వరికి ఎకరాకు 50 వేలు,వాణిజ్య పంటలకు 75వేలు, ఉద్యానవన పంటలకు రూ.లక్ష పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి టీ. జీవన్న, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, ఇవినాయుడు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, పువ్వల ప్రసాదు, త్రినాధ, బిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు. కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కిమిడి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీను గద్దెదించేందుకు సిద్ధంగా ఉండండి

అరకు పార్లమెంటు అధ్యక్షులు శ్రావణ్ కుమార్



విశాలాంధ్ర-పార్వతీపురం: రానున్న సాధారణ ఎన్నికల లో వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు టీడీపి శ్రేణులు అంతా కలిసికట్టుగా పనిచేయాలని అరకు పార్లమెంటు అధ్యక్షుడు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పిలుపు నిచ్చారు. నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర అధ్యక్షతన పార్వతీపురం లయన్స్ కళ్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.అరకు పార్లమెంట్ అధ్యక్షులుగా కొత్తగా నియమించబడిన కిడారి శ్రావణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నూతనంగా పార్లమెంట్ అధ్యక్షులుగా ఎన్నికైన కిడారి శ్రావణ్ కు నియోజక వర్గ ఇంచార్జి విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు నియోజక వర్గంలోని నేతలు శుభాకాంక్షలు తెలిపారు.ఈనెల 20న జరిగే యువగళం ముగింపు సభకు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు ద్వారపురెడ్డి జగదీష్,మాజీ శాసనసభ్యులు చిరంజీవులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి,పట్టణ ,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి రవికుమార్, ఎం వెంకటేశ్, బోను దేవీ చంద్రమౌళి, జిచంద్ర మౌళి, కొల్లి తిరుపతిరావు రౌతు వేణుగోపాల నాయుడు, పెంకి వేణు నాయుడు, గొట్టాపు వెంకట నాయుడు,బార్నాల సీతారాం,నారాయణరావు, గౌరు నాయుడు, కోలా బాబు, పోల సత్యనారాయణ, డాక్టరు భాను ప్రసాద్,సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు ఆశయాలు ఆదర్శనీయం

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ ఎస్సార్ శంక రన్ సమావేశం మందిరంలోఅమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు ఆదర్శనీయమని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. శుక్రవారం ఐటిడిఎ మీటింగ్ హాల్లో పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పీవో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ఆయన చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు. ఆయన ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం ఐటిడిఎ అధికారులందరు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి, ఈఈ సింహాచలం, డిప్యూటీ డీఎం%ఢ%హెచ్ వో విజయ పార్వతి, పీఎవో హరిక్రిష్ణ, ఏఎవో విజయరాణి, ఐటిడిఎ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్క విద్యార్థి సైన్స్ పై నైపుణ్యాలు పెంచుకోవాలి : ఎంఈఓ



విశాలాంధ్ర-కొమరాడ : ప్రతి విద్యార్థి సైన్స్ సబ్జెక్టు పై మంచి నైపుణ్యాలు పెంచుకోవాలని ఎంఈఓ నారాయణ స్వామి అన్నారు. శుక్రవారం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సదరన్ సైన్స్ ఫెయిర్ 2023 కార్యక్రమం నిర్వహించారు. దీనికి సంబంధించి మండలంలో ఉన్న అన్ని యాజమాన్య పాఠశాలల్లో వచ్చి వ్యక్తిగత, గూపులుగా సైన్సు ఎగ్జిబిట్స్ తెచ్చి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి 1 జామినారాయణ స్వామి, ఎంఈఓ 2 తిరుపతిరావుగా మాట్లాడుతూ సైన్స్ సబ్జెక్ట్ ప్రతి ఒక్క విద్యార్థికి నైపుణ్యం పెంచుకోవాలన్నారు. విక్రాంపురం కోటిపాం హెచ్ఎం వెంకట నాయుడు శ్రీనివాసరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు దీనికి ముఖ్యఅతిథులుగా ఇచ్చిన పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తమ అమూల్యమైన సందేశం తో సైన్స్ ఫెయిర్ పిల్లల్లో ఉండే సృజనాత్మక శక్తులు వెలికి తీసే విధంగా ఇటువంటి సైన్స్ ఫెయిర్ లో ప్రోత్సహిస్తాయని అన్నారు దీనిలో ముఖ్య భాగంగా స్టాల్స్ లో పిల్లలు వారు తెచ్చిన ప్రాజెక్టులను వివరించి చక్కగా అందరినీ ఆకట్టుకున్నారు తర్వాత వ్యక్తిగతంగా ఒక ప్రాజెక్ను గిరిజన సంక్షేమ పాఠశాల అబ్బాయి లక్ష్మీ ప్రసాద్ ను గేర్ బాక్స్ సంబంధించి ఎన్నిక చేయడం జరిగింది మరియు గ్రూపు ప్రాజెక్టుకి దలై పేట కు చెందిన డి గౌతమ్ మరియు జి దుర్గా ప్రసాద్ ని జిల్లా సైన్స్ ఫెయిర్ కి ఎన్నిక జరిగింది. ఈ మండల సైన్సు కోఆర్డినేటర్ సిహెచ్ రామకృష్ణ వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

500 నాటుసారా ప్యాకెట్లు పట్టివేత

విశాలాంధ్ర-పాచిపెంట: ఒడిస్సా రాష్ట్రం నుండి ఆంధ్రాకు అక్రమంగా నాటు సారాను తరలిస్తుండగా అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు ఆంధ్ర ఒడిస్సా ప్రాంతమైన పీ కోనవలస చెక్పోస్ట్ వద్ద ఐదుగురు మహిళలు 500 నాటుసార ప్యాకెట్లను అక్రమంగా తరలిస్తూ పట్టుబడినట్లు పాచిపెంట ఎస్సై పి. నారాయణ రావు తెలిపారు. ఈ మేరకు అదుపులోనికి తీసుకున్న ఐదుగురు ముద్దాయిలను రిత, గాందేలి పారమ్మ, కే రమ్య, రూడి సునీత, హెచ్ బినతి లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్సై పి. నారాయణరావు విలేకరులకు తెలిపారు.

అగ్నిస్త్రం తయారీతో ఎన్నో ఉపయోగాలు



విశాలాంధ్ర-పాచిపెంట: అగ్నిస్త్రం తయారీతో ఎన్నో ఉపయోగాలని అన్ని రకాల పంటలలో అన్ని రకాల కాయ తోలుచు మరియు ఆకు తినే పురుగుల నివారణకు ఎంతో ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు పి కోన వలస గ్రామంలో రైతు కొట్టాడ సత్యనారాయణ మొక్కజొన్న పొలంలో కత్తెర పురుగు ఉధృతిని తగ్గించేందుకు అగ్ని హస్తం తయారీ చేపట్టారు.అనంతరం దాని నివారణకు ప్రకృతి సేద్య ఎల్ టు సి ఆర్ పి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో 50 లీటర్ల అగ్నిస్త్రం తయారు జరిగింది. తయారీ విధానం ను రైతులకు వివరించారు.15 లీటర్ల అగ్ని అస్త్రం తయారీకి ముందుగా ఒక కిలో పచ్చిమిర్చి అరకిలో వెల్లుల్లి మూడు కిలోల వేపాకు రెండు కిలోల జామాకు లేదా రెండు కిలోల జిల్లేడు ఆకు లను ముద్దగా తయారు చేసుకుని 15 లీటర్ల ఆవు మూత్రంలో కలిపి నాలుగు పొంగులు వచ్చినంత వరకు మరిగించిన తర్వాత 24 గంటలు చల్లార్చి వడగట్టిన ద్రావణాన్ని ట్యాంకుకు అర లీటరు చొప్పున కలుపుకుని పిచికారి చేసుకోవడం ద్వారా అన్ని పంటలలో ఆకు చుట్టూ లేదా కాయ తోలుచు పురుగులను నివారించుకోవచ్చునని తెలిపారు అర లీటరు కుంకుడు రసం కలపడం ద్వారా ఈ కషాయం పంటకు బాగా పట్టి కత్తెర పురుగును సమర్థవంతంగా నివారిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఐసిఆర్‌పి కుమార్, రైతులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధితో అగ్నిబాధితులను ఆదుకుంటా

ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-వేపాడ: ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దబ్బిరాజుపేట అగ్నిబాధితులను ఆదుకుంటామని ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు భరోసా నిచ్చారు. మండలంలోని దబ్బిరాజుపేటలో బుధవారం రాత్రి అగ్నిప్రమాదం జరిగి మూడు పశువులు, రెండు పశువుల పాకలు, గడ్డివాములు కాలిపోయిన నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదో కంటి తుడుపుగా సహాయం అందించడం కాకుండా జరిగిన నష్టం నుండి పూర్తి ఉపశమనం కల్పించేందుకు వీలుగా సీఎం సహాయ నిధినుండి భారీ మొత్తంలో సహాయం అందించేలా చర్యలు చేపడతామన్నారు. జరిగిన నష్టానికి మించి నివేదిక సమర్పించాలని గ్రామ రెవిన్యూ అధికారి దెక్క ప్రసాద్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన పశువులను పరిశీలించి విచారం వ్యక్తం చేసారు. ఈ పరిశీలనలో ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, జడ్పీటీసీ ఎస్ అప్పారావు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నీలుబోగి వెంకటరావు, గ్రామ సర్పంచ్ దండుపాటి ముత్యాలమ్మ, మండల యువజన విభాగం అధ్యక్షులు ఉప్పిన శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు ముమ్మలూరి జగ్గిబాబు, వైఎస్ఎంపీపీ అడపా ఈశ్వరరావు,సర్పంచులు మురిపిండి గంగరాజు, బోజంకి రామునాయుడు, కోళా సతీష్, గొంప వేమనరాము,ఎంపీటీసీలు టీవీ రమణ, ఆకుల సత్యనారాయణ, నాయకులు దండుపాటి సత్తిబాబు, కండిపల్లి పెదనాయుడు, చామలుల గంగాధర్, దుల్ల సన్యాసిరావు, బుర్ర శ్రీను,అడపా హరీష్,దివడారి శేఖర్, పాల్గొన్నారు.

అగ్నిబాధితులకు చినరామునాయుడు చిరుసాయం.

ముగ్గురికి రూ.7వేల నగదు అందజేత

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని నీలకంఠరాజపురం గ్రామానికి చెందిన డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు దబ్బిరాజుపేట అగ్ని బాధితులకు శుక్రవారం చిరుసాయం అందించారు. ఎమ్మెల్యే కడుబండి వెంట పరామర్శకు వెళ్లిన చినరామునాయుడు వారి దయనీయ పరిస్థితిని గమనించి ఎమ్మెల్యే సమక్షంలో బాధితుడు కండిపల్లి దేముడుకు రూ. 3వేలు, మరో ఇద్దరు బాధితులకు రెండేసి వేలు చొప్పున మొత్తం రూ.7 వేల నగదును అందజేయడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపాధ్యాయుల చేయూత

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: స్థానిక బాడంగి జడ్పీ పాఠశాలలో పదో తరగతి చదువు తున్న అరుగురు దివ్యాంగ విద్యార్థులకు టెస్ట్ స్టడీ మెటీరియల్ ఇదే పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కిలపర్తి నారెమ్మ,బి.విజయమ్మలు హెచ్ఎం. సత్యనారాయణ చే అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఉపాధ్యాయు దు కొల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత శాదిస్తున్నారని ఈపేదని కూడా 6గురు విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరవుతున్నారని వీరు కూడా శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులు స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందించదగ్గ విషయమని,ఇలా మనసున్న దాతలు దివ్యాంగుల అభివృద్ధికి సాయపడాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యు.రామారావు దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ మద్దతు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు, ఆయాలు చేస్తున్న సమ్మెకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, శృంగవరపుకోట నియోజకవర్గ యువనేత గొంప క్రిష్ణ మద్దతు ప్రకటించి శుక్రవారం దీక్షలో కూర్చొని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా గొంప క్రిష్ణ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లు అమలుకు టీడీపీ సంపూర్ణంగా మద్దతుగా ఉంటుందన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో వైసీపీ మీనమేషాలు లెక్కపెడుతోందని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అధినేత చంద్రబాబుతో మాట్లాడి డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలను విస్మరించిందన్నారు. ఈ కార్యక్రమంలో రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు), జుత్తాడ రామసత్యం (శృంగవరపుకోట మండల పార్టీ సెక్రటరీ), అరాణి రమేష్, (ఎస్.కోట టౌన్ చీఫ్ సెక్రటరీ), ఆదారి ఉమామహేశ్వరరావు (గోపాలపల్లి సర్పంచ్), గనివాడ సన్యాసినాయుడు (వినాయకపల్లి సర్పంచ్), అక్కునాయుడు యలమంచిలి (టీడీపీ సీనియర్ నాయకులు), శ్రీను బొబ్బిలి, కర్రి శ్రీను, చొక్కాకుల శ్రీనివాస్, వెంకటరమణ పాల్గొన్నారు.

యువగళం ముగింపు సభకు తరలిరావాలి

- టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున పిలుపు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఈనెల 20న భోగాపురం మండలం పోలిపల్లిలో జరిగే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభకు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు, చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కిమిడి నాగార్జున పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్వహించిన చీపురుపల్లి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత ఆకాంక్షలను సాకారం చేసేలా విధంగా చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా సాగిందన్నారు. అధికార పార్టీ ఎన్ని ఆటంకాలు కలిగించినా.. తమ యువనేత సంకల్పంతో ముందుకు సాగి చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు. పాదయాత్ర సమయంలో లోకేష్ అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యారని, వైసీపీ పాలనలో వారు పడుతున్న ఇబ్బందులను కళ్లారా చూశారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీదే విజయమని తెలిపారు. భోగాపురంలో జరిగే సభకు పార్టీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఇతర ముఖ్య నేతలు అందరూ తరలివస్తారని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పైల బలరాం, రౌతు కామ నాయుడు, వెన్నె సన్యాసి నాయుడు,తిరుమలరాజు కిరణ్ కుమార్ రాజు, దన్నాన రామ చంద్రుడు, సారేపాక సురేష్ బాబు, తాడ్డే సన్యాసి నాయుడు, బలగం వెంకట రావు, మహంతి అప్పలనాయుడు, పిళ్ళా అప్పలనాయుడు, మహంతి రమణ మూర్తి, కెంగువ ధనుంజయ,ముల్లు రమణ, మండల చంటి పాల్గొన్నారు.

అంగన్వాడి సిబ్బంది డిమాండ్లు పరిష్కరించాలని కళ్లకు గంతలు కట్టి మోకాళ్లపై నిరసన

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం పాదయాత్రలో ఇచ్చిన అంగన్వాడి సిబ్బందికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్ర వారం ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా అంగన్వాడీలు వినూత్న నిరసన తెలిపారు. ఎన్టీఆర్ బొమ్మ జంక్షన్లో అంగన్వాడీలు కళ్లకు గంతలు కట్టి మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కామేశ్వరి, బి.శ్రీదేవి, అనూరాధ, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

కంప్యూటర్ సైన్స్ విభాగం ప్రొఫెసర్ డా. వంశీకృష్ణ సీతంకాళాశాల సందర్శన



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాల ను డైరెక్టర్ ఇన్నోవేషన్స్ అండ్ స్టార్టప్, స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పి.వంశీ కృష్ణ, శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మొదట సంవత్సరం సి.ఎస్.సి విద్యార్థులతో "ఇన్నోవేషన్ డెవలప్మెంట్ ప్రాసెస్ మరియు టెక్నాలజీ రెడినెస్ లెవెల్" పై విద్యార్థులకు సూచనలు, సలహాఇచ్చారు. అలాగే స్టార్టప్ పై అవగాహనను కల్పించి, సరికొత్త సాంకేతిక"ఆలను గుర్తి వివరించారు.ఎస్.పి.టి.ఐ.ఎల్ సర్టిఫికేషన్ కోర్సుల ద్వారా విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. సి. ఎస్. సి బ్రాంచ్ ఉద్యోగ అవకాశాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, మొదటి సంవత్సరం విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీలత, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

జిల్లా ఎస్పీ ఎం.దీపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎం. దీపిక పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాల వేసి, నివాళులు అర్పించి, మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ - భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధన కోసం అమరణ దీక్ష చేపట్టి, ప్రాణాలను అర్పించి, అమరజీవిగా నిలిచిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములన్నారు. మహాత్ముడు బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన ఘనత శ్రీరాములదన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీ వెంట నడిచి, సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని, జైలుశిక్ష అనుభవించారన్నారు. కుల, మతాల పట్టింపులు లేకుండా వ్యవహరించి, హరిజనులను దేవాలయంలోకి అనుమతించాలని నిరాహార దీక్ష చేపట్టారన్నారు. శ్రీరాములు నిరాహార దీక్షతో అప్పటి మద్రాసు ప్రభుత్వ హరిజనులను దేవాలయంలోకి అనుమతిస్తూ శాసనాలు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు త్యాగాలను గుర్తిస్తూ నెల్లూరు జిల్లాకు 2008లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేసారన్నారు. అటువంటి మహనీయుణ్ని ఆయనవర్ధంతి రోజున స్మరించుకోవడం, నివాళులు అర్పించడం తెలుగువారిగా మనందరి బాధ్యతని జిల్లా ఎస్పీ ఎం. దీపిక అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, విజయనగరం డిఎస్పీ ఆర్. గోవిందరావు, భోగాపురం సిఐ వెంకటేశ్వరరావు, ఎస్పీ సిఐ కే.కే.వి.విజయనాథ్, డిసిఆర్బీ సిఐ జె.మురళి, సిసిఎస్ సిఐఎం.బుచ్చిరాజు, ఆర్ఐలు టి. శ్రీనివాసరావు, ఎన్. గోపాల నాయుడు, బి. రమణమూర్తి, ఆర్ఎస్ఐలు నారాయణరావు,నీలిమ, రామకృష్ణ, శ్రీనివాసరావు, ప్రసాదరావు, కార్యాలయ పర్యవేక్షకులు ప్రభాకరరావు, కామేశ్వరరావు,ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనరంజక పాలన సీఎం జగన్ తోనే సాధ్యం

శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-వేపాడ: పేదలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే కాకుండా జనరంజక పాలన సీఎం జగన్ తోనే సాధ్యమని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని సింగరాయి సచివాలయంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో భాగంగా అరిగిపాలెం గ్రామంలో పల్లెనిద్ర అనంతరం గ్రామసర్పంచ్ దుల్ల లక్ష్మి సన్యాసినాయుడు ఏర్పాటు చేసిన అల్పాహార విందు అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి పార్టీ కరపత్రాలను పంచుతూ ఏపీకి జగన్ ముఖ్యమంత్రిగా మళ్లీ ఎందుకు రావాలి అన్న అంశాలపై ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ మరో పక్క అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం జగన్ ఎంతటి పరిపాలనా దక్షుడో ప్రజలు గ్రహించా లన్నారు. అవినీతి రహిత పాలన అందిస్తూ అన్ని రంగాలలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ఎం జగ్గిబాబు సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వర రావు, ఎంపీటీసీలు టీవీ రమణ, ఆకుల సత్యనారాయణ, మండల పార్టీ యువజన అధ్యక్షుడు ఉప్పిన శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచులు బోజంకి రామునాయుడు,బుద్ద అప్పలనాయుడు, మురిపిండి గంగరాజు, గొంప వేమన రాము, నాయకులు ద్వారపూడి గంగు నాయుడు నిరుజోగి శ్రీను, కండిపల్లి పెదనాయుడు, దండుపాటి సత్తిబాబు,దివడారి శేఖర్,గ్రామ వాలంటీర్లు, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-భోగాపురం : భోగాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు శుక్రవారం ప్రారంభించారు. పండిన ప్రతీ గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అయన అన్నారు. ఏ రైతు కూడా తన పంటని దళారీ మధ్యవర్తుల ధర కన్నా తక్కువ కు అమ్ముకోవాల్సిన అవసరం లేకుండా రైతుభరోసా కేంద్రాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు గా పనిచేస్తాయని తెలిపారు. వరి సాగు చేసే రైతులు ఈ అవకాశం విని యోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అప్పలనాయుడు,వ్యవసాయాధికారి హరి కృష్ణ, సుందర హరీష్,పి.ఎ.సి.ఎస్ అధికారి రామిశెట్టి జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

నాలుగో రోజుకు చేరిన అంగన్వాడీలు నిరవధిక సమ్మె

తెలుగుదేశం పార్టీ నిరవధిక సమ్మెకు సంఘీభావం

విశాలాంధ్ర-మెరకముడిదాం: ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆదేశాలు మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో తమ డిమాండ్లు పరిష్కారం కోసం అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి నాలుగు రోజులకు చేరుకుంది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుట్ అమలు చేయాలని, తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచుతామని,మినీ అంగన్వాడీ సెంటర్లును మెయిన్ సెంటర్లుగా మార్చాలని తదితర డిమాండ్లతో శాంతి యుతంగా సమ్మె చేయగా, అంగన్వాడీ కేంద్రాల తలుపులు తాళాలను పగులగొట్టి ఆశాంతికి గురిచేసిన కారణంగా శుక్రవారం నాడు యూనియన్ ఆదేశాలు మేరకు ఎర్ర చీరలు ధరించి, కళ్లకు గంతలు కట్టుకొని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమ్మె కొనసాగించారు. అంగన్వాడీ హెల్పర్స్, వర్కర్స్ చేపడుతున్న నిరవధిక సమ్మెకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు మాట్లాడుతూ అంగన్వాడీవర్కర్స్, హెల్పర్స్ న్యాయమైన డిమాండ్లును తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల రమణమోహన రావు, కెంగువ ధనుంజయ, పిన్నింటి సన్యాసినాయుడు, కృష్ణ తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

జనవరిలో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాజమహేంద్రవరంలో జనవరి 5, 6, 7 తేదీల్లో నిర్వహించనున్న ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని తెలుగు వెలుగులు విశ్వవ్యాప్తం కావాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆకాంక్షించారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్య సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడ పత్రికలు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆవిష్కరించారు. డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షులుగా ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో తెలుగుభాషలో 25 సాహితీ ప్రక్రియలపై మూడు రోజుల పాటు సదస్సులు నిర్వహించబడుతున్నాయి. రాజారాజ నరేంద్రుని పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనంగా నిర్వహించే కార్యక్రమంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ సాహితీ ప్రక్రియలలో ప్రముఖ సాహితీవేత్తలందరూ పాల్గొంటున్నారు. వివిధ రాష్ట్రాల గవర్నర్లు, సినీ ప్రముఖులు కూడా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం నుండి 50 మందికి పైగా సాహితీవేత్తలు పాల్గొంటున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా భోగోజు సూర్యలక్ష్మి వ్యవహరిస్తున్నారు. ఆహ్వానపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో సాహితీవేత్తలు అవధాని కట్టమూరి చంద్రశేఖర్, హేమలింద, అరసం కార్యదర్శి రత్నాల బాలకృష్ణ, సంచాలకులు రేపల్లె ఈశ్వర్ కొంకేపూడి అనురాధ, చిన్నాదేవి, సాలూరి సంతోష్, దాసరి పద్మ, ఈపు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

మహిళలంటే చాలా గౌరవం : ఎమ్మెల్యే సంబంగి

విశాలాంధ్ర-రామభద్రపురం: మహిళలంటే తనకు గౌరవం అని 40 సంవత్సరాలు నుంచి రాజకీయం చేస్తున్నాని ఎప్పుడూ కూడా మహిళలను అగౌరవపరిచి మాట్లాడ లేదని నాకు తెలియదని ఎమ్మెల్యే సంబంగి వెంకట చిన్నప్పలనాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పిఏసిఎస్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి వైకాపా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఏడాది క్వింటాకు 143 ప్రభుత్వము పెంచడం జరిగిందని. రైతులు మండల పరిధిలోని ఉన్న పిల్లలకు ధాన్యాన్ని పంపించాలని కోరారు. ధాన్యం పంపించిన 21 రోజులలో రైతు యొక్క ఖాతాలో ధాన్యం డబ్బులు జమవుతాయని అన్నారు. ఇది రైతు ప్రభుత్వం అని రైతులు మేలుకోరే పథకాలను మన ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్నారని అన్నారు. అలాగే తప్పై ఆంధ్రజ్యోతిలో అంగన్వాడీలను అగౌరవ పరిచిమాట్లాడినట్లు వార్త కథనం ప్రసారించడం జరిగిందని అన్నారు. తనపై తప్పుడు కథనాలు రాస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆ విలేఖరి పైన, సంస్థ పైన లీగల్ గా కోర్టులో చూసుకోవడం జరుగుతుందన్నారు. విలేకరులు అబద్దాలు తప్పుడు కథనాలు ప్రచురిస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మణరావు, జడ్పీటిసి సరస్వతి, బాడంగి జడ్పీటిసి పెద్దింటి రామారావు బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు పంతులు పిఎసిఎస్ అధ్యక్షులు శేఖర్, వైకాపా నాయకులు ఏకనాథ్, చందు, నాగిరెడ్డి కామేశ్వరరావు, సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి వస్తే మరింత మెరుగైన సంక్షేమ పథకాలు : కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: టీడీపీ అధికారంలోకి వస్తే మరింత మెరుగైన సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తామని నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి అన్నారు. ఎస్.కోట మండలం, పెదఖండేపల్లి యాళ్లపేట గ్రామంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి హాజరయ్యారు. టీడీపీ ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో క్లస్టర్ ఇన్చార్జ్ & యూనిట్ ఇంఛార్జ్ ఇందుకూరి శ్రీనురాజు, బూత్ ఇన్చార్జి ఆదిబాబు సారథ్యంలో టీడీపీ నాయకులు గురువారం రాత్రి ఇంటింటికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు మినీ మేనిఫెస్టో పథకాల గురించి వివరించారు. ఇంకా రెండు రోజులు మాత్రమే గడువు ఉంది. కావున పట్టణంలో ఉన్న ప్రతీ క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల పరిధిలో ఉన్న ఓటరు జాబితాలను పరిశీలించి దొంగ ఓట్లను గుర్తించాలని, టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తే, వాటిని మరల చేర్పించాలని సూచించారు. త్వరగా కొత్త ఓట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే లలితకుమారి సూచించారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, జెడ్పిటిసి అభ్యర్థి ఖీమిడ్డి అరుణ, పెదఖండేపల్లి అధ్యక్షులు, బోనంగి జ్యోతి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు, యువత పాల్గొన్నారు.

మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించండి : ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గిరిజనులకు సూచించారు. 292వ రోజు ఎస్.కోట మండలం, ధర్మావరం ఎస్టీ కాలనీ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి ప్రతి గడపలోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి పంపిన లేఖను అందజేస్తూ, నాలుగేళ్లలో దేవుని దయతో, మీ అందరి చల్లని చూపులతో మంచి చేసామని, ఇక ముందు మంచి చేస్తామని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేదవానికి మెరుగైన సేవలు అందించటం ద్వారా పేదప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి గ్రామంలో అట్టడుగు స్థాయికి చేర్చే వరకు ప్రభుత్వం కృషి చేస్తుందని, పల్లెల అర్థిక ప్రగతికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కడుబండి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, వైస్ ఎంపీపీ సినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు మోపాడ కుమార్,ఎస్సీ జెడ్పిటీసీ పోతపల్లి లక్ష్మి, పోతపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, ఎస్.కోట వార్డు సభ్యులు మజ్జి శేఖర్, కేత వీరన్న, సీతం పేట అప్పల సత్యం, సరిపల్లి గణేష్,వెంకటరమణ పేట ఆవాల కృష్ణ, గొరిపూరం కండిగిల సర్పంచ్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సత్య కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక తోటపాలెం లో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు అయి ఎస్. పల్లవి, బి ఎ ద్వితీయ సంవత్సరం, సి హెచ్ శ్రీలక్ష్మి, బి ఎ ప్రథమ సంవత్సరం డిసెంబర్ 7 నుంచి 9 వరకు రాజమండ్రి నన్నయ్య యూనివర్సిటీ లో జరిగిన సౌత్ మరియు వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. ఎస్ పల్లవి 64కేజీల విభాగము లో బంగారు పతకం, సి హెచ్ శ్రీలక్ష్మి 81కేజీల విభాగం లో బంగారు పతకం సాధించారు. ఫెన్సింగ్ లో బిఎ ప్రథమ సంవత్సరం చదువుతున్న శ్రీ రుష్య ఆంధ్ర యూనివర్సిటీ గేమ్స్ స్పోర్ట్స్ లో అంతర్ కళాశాల ల పోటీలో ప్రథమస్థానాన్ని పొంది, జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. ఈ సందర్భంగా ప్రతిభకనబరిచిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశిభూషణరావు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి వెయిట్ లిఫ్టింగ్ కోచ్ చల్లా రామ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలియజేశారు. విజేతలకు నగదు బహుమతిని అందజేశారు.

జామిలో ఘనంగా క్రిస్మస్ మహోత్సవం



విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి క్రిస్మస్ మహోత్సవ వేడుకలను నిర్వహించారు. ఫాస్టర్ శామ్యూల్ దానం వాక్య బోధనతో ఈకార్యక్రమం మొదలు కాగా ముఖ్యఅతిథిలుగా స్థానిక ఎస్‌కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, జామి జెడ్పిటిసి గొర్లె సరయు, జామి గ్రామ వైఎస్ఆర్ సీనియర్ నేత అల్లు సత్యాలు హాజరయ్యారు. ఈసందర్భంగా క్రిస్మస్ వేడుకల విశేషాన్ని అతిథులు వివరించారు. అనంతరం వివిధ గ్రామాలనుంచి వచ్చిన ఫాస్టర్ల వాక్యబోధనలతో క్రైస్తవులంతా సంతోషం చెందారు. ఈకార్యక్రమంలో ఫెలోషిప్ అధ్యక్షుడు శామ్యూల్, కమిటీ ఫాస్టర్ కాలేబు, తిమోతి, డేవిడ్, ప్రదీప్ తలగాన, తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా అతిథులను ఘనంగా సత్కరించారు.

పార్వతీపురం నియోజకవర్గ టిడిపిలో భారీ చేరికలు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: పార్వతీపురం మండలం చినమరికి గ్రామంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బోనెల విజయ చంద్ర గారి ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోచేరడంజరిగింది ఈ సందర్భంగా విజయ్ చంద్ర గారు కండువాలు లు వేసి పార్టీలోకి ఆహ్వానించారు గ్రామ పెద్దలతో ఊరు యొక్క పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ భాస్కరరావు సీతారాం మండల పార్టీ అధ్యక్షులు బోను దేవి చంద్రమౌళి పోల సత్యనారాయణ చినమరికి టిడిపి నాయకులు మరిశెర్ల సత్యం నాయుడు మరిశర్ల తవిటి నాయుడు గవర అప్పి నాయుడు గవర గుంపస్వామి దొంబ్లు శ్రీరాములు అగినేంద్రపు దాలి నాయుడు అగినేంద్రపు ఫకీర్ నాయుడు బోద పిండి స్వామి నాయుడు బోద పిండి భాస్కరరావు గొబ్బూరు లక్ష్మునాయుడు గవర సత్యనారాయణ జనసేన పార్టీ నాయ కులు అగ్గాల నవీన్ కుమార్ పలువురు టిడిపి కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

సులభతరంగా విద్యాబోధన అందించాలి : డిడి మంగ వేణి

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలో గల దోను బాయి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను డిప్యూటీ డైరెక్టర్ మంగవేణి సందర్శించారు పాఠశాలలో డిజిటల్ విద్య విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధించాలని, గణితం సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయులు విద్యార్థులకు మెలకువలను నేర్పాలని, మంచి మెనూ అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు కే. సుబ్బారావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపిన శివ కుమార్

విశాలాంధ్ర-సీతానగరం: రాష్ట్ర విద్యార్థి విభాగకమిటీలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా పార్వతీపురం మన్యంజిల్లా, సీతానగరం మండలంలోని గాదెలవలసకు చెందిన బొమ్మాలి శివకుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటికే శివకుమార్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా పనిచేస్తున్నారు. తనకు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించిన ఎమ్మెల్యే జోగారావును కలసి కృతజ్ఞతలు తెలిపారు.

చీకట్లో పార్వతీనగర్...

విశాలాంధ్ర- పార్వతీపురం రూరల్ : మండలంలో గల కృష్ణపల్లి పంచాయితీ పార్వతీనగర్‌లో గత 11 రోజుల నుండి వీధిలైట్లు వెలగకపోవడం వల్ల భయభ్రాంతులకు గురవుతున్నారు. గతంలో నర్సిపురం గ్రామంలోగల కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం చోరీ జరిగిన సంగతి తెలిసిందే. అలాగే వెంకంపేట పంచాయితీ వైకేయం నగర్ ఇంట్లో చోరీ జరిగిన సంగతి తెలిసిందే. ఈ చీకటి కారణంగా ఎప్పుడు ఏం జరుగుతుందో అని కాలనీ వాసులు భయాందోళనలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు వీధిలైట్లను వేసి వెలుగుని అందాలని జరగకుండా చూడాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను బలవంతంగా తెరవడం ఆపండి

తహశీల్దార్‌కు అంగన్‌వాడీ కార్యకర్తల వినతి



విశాలాంధ్ర-జామి: సమస్యల పరిష్కారం కోసం సమ్మెలో పాల్గొన్న మాపై కక్షపూరితంగా వ్యవహరించడమే కాకుండా అంగన్‌వాడీ కేంద్రాలను తాళాలు పగులగొట్టి బలవంతంగా తెరవడం అత్యంత దారుణమని మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేసారు. తమ సమ్మెలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది స్థానిక తహశీల్దార్ జి. హేమంతకుమార్‌కు వినతి పత్రం అందజేసారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సురేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలంతా కలిసి తమ ఆవేదన వ్యక్తం చేసారు. తాళాలను బలవంతంగా తీయడం వలన కేంద్రాలలో సరుకులు పోయే అవకాశం ఉందని వాటి బాధ్యత అధికారులే తీసుకోవాలని కోరారు. ఏ మమ్మల్ని ఇలా ఇబ్బంది పెట్టడం భావ్యం కాదన్నారు. వెంటనే కేంద్రాలను తెరవడం ఆపాలని కోరారు.

ఆదివారం పింఛనుదారులతో సమావేశం

విశాలాంధ్ర-బెలగాం: అఖిలభారత పింఛనుదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతుబజారు వెనుక గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారుల భవనంలో పార్వతీపురం సబ్ ట్రెజరీ పరిధిలోగల పింఛనుదారులతో ఆదివారం ఉదయం పది గం.లకు సమావేశం జరుగునని పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోషియేషన్ కార్యదర్శి దొడ్డికె గణపతిరావు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా కలెక్టరు, జిల్లా అధికారులు హాజరవుతారని, ఈ సమావేశంలో 10 మంది పింఛనుదారులను గౌరవంగా సత్కరించనున్నట్లు తెలిపారు. కావున పార్వతీపురం సబ్ ట్రెజరీపరిధిలో పింఛనుదారులంతా ఈ దినోత్సవానికు హాజరవ్వాలని కోరారు.

వైద్యాధికారి హెల్త్ విజిటర్ పై నిందలు తగవు : వైద్య ఉద్యోగుల జేఏసీ

విశాలాంధ్ర-బెలగాం: మొండెంఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారిణి డాక్టర్ జి. ప్రజ్ఞ & హెల్త్ విజిటర్ కె. భారతి తమ విధి నిర్వహణలో భాగంగా వలసపల్లిగ సబ్ సెంటర్, హెల్త్ వెల్నెస్ సెంటర్ ను తనిఖీ నిమిత్తం సందర్శించినప్పుడు సబ్సెంటరు అప్ టు డేట్ గా రికార్డ్స్ లేకపోవడం, ఎమ్మెర్జీ డ్రగ్స్ రొటీన్ మెడిసిన్స్ లేకి ఉండటం, ఎం.ఎల్.హెచ్.పి జి. గౌరీలక్ష్మి హెడ్ క్వార్టర్ లో నివాసం లేకపోవడం, ఎం.ఎల్.హెచ్.పి.ఎస్ లోపాలు ఉన్నట్లుగా వారి పరిశీలనలో తేలింది. ఈ విషయమై సదరు ఎం.ఎల్.హెచ్.పి గౌరీలక్ష్మిని వివరణ అడగగా సరైన సమాధానాలు చెప్పకపోవటం వలన నిన్నై పై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించుట జరుగునని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రజ్ఞ, హెచ్.వి భారతి చెప్పగా వెంటనే గౌరీలక్ష్మి కోపంతో వాళ్ళిద్దరిని తిట్టి మనస్తాపంతో సమీపంలో ఉన్న కొన్ని మాత్రలు అధిక మోతాదులో నోటి ద్వారా తీసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేసినది. దానిని మెడికల్ %ఆ% హెల్త్ జేఏసీ తరపున తీవ్రంగా ఖండిస్తూ ఉద్యోగ నిర్వహణలో భాగంగా తనిఖీ చేసారే గాని ఇంకో ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. గత 30 సంవత్సరాలుగా ఉద్యోగంలో ఎన్నో చోట్ల పనిచేసి, ఎంతో అనుభవం ఉన్న సీనియర్లపై నిందలు తగవు అన్నారు. ఐటిడిఏపిఓ దృష్టికి తీసుకువెళ్ళి జరిగింది స్పష్టం చేశారు. అందులో భాగంగా డిఎం%ఆ%హెచ్.ఓకు హెల్త్ జేఏసీ తరపున వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తిరుమల ప్రసాద్, డాక్టర్ వినోద్ కుమార్, సిహెచ్ఓ ఎస్.వి రమణ, సి.హెచ్.ఓ.శ్రీ. సత్యనారాయణ, ఎంపిహెచ్ఈఓ జయ, ఫార్మసిస్ట్

నిడగల్లులో ఏపీకి సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎందుకుకావాలంటే

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని నిడగల్లు గ్రామ సచివాలయంలో శుక్రవారం సాయంత్రం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జోగారావు పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు.రానున్న సాధారణ ఎన్నికలలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ను గెలిపించాలని కోరారు. సచివాలయంఎదుట అభివృద్ధి, సంక్షేమం పనులకు సంబంధించి డిజిటల్ షైన్ బోర్డును ఎమ్మెల్యే జోగారావు, ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, మండలపార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, సర్పంచ్ అరుద్రమ్మ, వైస్ ఎంపిపి ఎస్.సూర్యనారాయణ, గాజాపు శ్రీనివాసరావు, పరువాడ తిరుపతిరావు, ఎస్ రాజు పాత్రుడు, సెక్రెటరీ తిరుపతి రావు, సచివాలయం సిబ్బంది, అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రారంభంచేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు. అక్కడ నుండి వీదులలో నినాదాలు చేస్తూ ప్రధాన రోడ్డుకు చేరుకున్నారు. ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన వైఎస్సార్సీపీ జెండాను నాయకులు ఎగురవేసారు. ఇంటింటికీ వెళ్లి కార్యక్రమ ఆవశ్యకత గురించి వివరించారు. వివిధ పథకాల ద్వారా గత నాలుగున్నర ఏళ్లలో డిబిటి, నాన్ డిబిటి ద్వారాకోట్లరూపాయల పథకాలను లబ్దిదారులకు అందించినట్లు తెలిపారు.అనంతరం ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి కరపత్రాలు పంపిణీ చేశారు. గడచిన నాలుగున్నరేళ్ళ కాలంలో సిఎం జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్సీపీ విజయంకోసం అంతా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోల ఈశ్వరనారాయణ, కొట్నాన రత్నాకర్, ఆర్వీ పార్థసారథి, ఎన్ రామకృష్ణ, వెంకటప్పలనాయుడు, బుడితి గౌరునాయుడు, బుడితి ముకుంద, కురమాన శ్రీనివాసరావు, ఎస్ కిరణ్ కుమార్, గోపాల్, దాసరి సింహాచలం, దాసు, లక్ష్మణరావు, నాయకులు, కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు అభిమానులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కళ్ళకు గంతలు కట్టి అంగన్వాడీలు నిరసన

విశాలాంధ్ర - గజపతినగరం : సమస్యల పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు శుక్రవారం గజపతినగరం మండల పరిషత్ కార్యాలయం వద్ద కళ్ళకు గంత లు కట్టుకొని నిరసన తెలియజేశారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి లక్ష్మి ఆధ్వర్యంలో నాలుగవ రోజు ధర్నా నిర్వహించారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీలు నెరవేర్చే వరకు పోరాటం జరుగుతుందన్నారు అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్‌కు అందజేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం సుభాషిని పి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షణ చేసిన ఎంపీడీఓ ప్రసాద్

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని పలు గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలను ఎంపిడిఓ ప్రసాద్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ పూర్ణిమ, వెలుగు సిబ్బంది పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదే శాలు మేరకు కేంద్రాలను దగ్గరుండి ప్రారంభం చేశారు. కొన్ని గ్రామాల్లో తాళాలు పగుల గొట్టి కేంద్రాలను ప్రారంభం చేశారు. గ్రామాల మహిళా వాలంటీర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

మద్దతు ఇవ్వండని కోరిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

విశాలాంధ్ర - సీతానగరం : డిసెంబర్ 16నుండి పెన్ డౌన్ చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు ఇవ్వాలని కోరుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం సభ్యులు బి.ఈశ్వరరావు, అనసూర్యలు జిల్లా పిఆర్టియు అధ్యక్షుడు వోలేటి తవిటి నాయుడుకు వినతి పత్రాన్ని అందజేశారు. తమసమస్యలను ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని, రెగ్యులర్ చేస్తామని చేయలేదని, మినిమం ఆఫ్ టైం స్కేల్ కూడా అమలు చేయలేదని,3నెలలు నుండి జీతాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు .ఈప్రభుత్వం వచ్చాక ఒక్క రూపాయి జీతం పెంచలేదని, కావున విధిలేని పరిస్థితిలో డిశంబర్16నుండి పెన్ డౌన్, డిసంబర్ 20 నుండి సమ్మెలోకి పోదలచుకున్నామని తెలిపారు. ఉపాద్యాయ సంఘాలు సంపూర్ణ మద్దతు తెలియ జేయడమే కాకుండా ఇతర సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా అధ్యక్షుడు తవిటినాయుడు తెలిపారు.

కరువును పరిశీలించిన రాష్ట్రస్థాయి టిడిపి నాయకులు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : పార్వతిపురం మన్యం జిల్లా మండలంలో గల పలు గ్రామాలను సందర్శించిన టిడిపి నాయకులు తుఫాను కారణంగా కొంత వరకు పంట నష్టం జరగకపోయినప్పటికీ వరి నాట్లు వేసిన సమయంలో సకాలంలో వర్షాలు పడకపోవడం వల్ల మండలంలో సూడిగాం పెద్ద బొండపల్లి ఎంఆర్ నగరం చిన్న బొండపల్లి సంగం వలస గంగాపురం ములగ జమదాల కవిటిభద్ర వెంకంపేట గ్రామాలలో పంట కరువు కనిపించిందని టిడిపి నాయకులు అన్నారు ఆయా గ్రామ ప్రజలు సకాలంలో వర్షాలు కురవక తమకు వరి పంట నష్టం వచ్చిందని నష్టపరిహారం ఇప్పించి తమను ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పార్వతీపురం నియోజకవర్గం సంబంధించి స్థానిక గాయత్రీ డిగ్రీ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళ నిర్వ హించారు. ఈ జాబ్‌మేళాకి 16 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబు మేళాకుకు సుమారు 521 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా అందులో 136 మంది వివిధ కంపనీలలో ఎంపిక కావడం జరిగింది . ఈ యొక్క జాబ్ మేళ కార్యక్రమం లో ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఎపి టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, రీజనల్ నైపుణ్యాభివృద్ధి అధికారి రోహిణి, జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వహీదా, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయికుమార్, గాయత్రీ డిగ్రీ కళాశాల చైర్మన్ పి.వి.కె. మణికుమార్ హజరుయ్యరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు నిరుద్యోగ యువతీ యువకులనుద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉద్యోగ మేళా నిర్వహించటం చాలా సంతోషకరంగా ఉందని, నిరుద్యోగ యువతీ యువకులు అవకాశం అందిపుచ్చుకోవాలని అన్నారు. టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఇలాంటి జాబ్ మేళా ద్వారా అవకాశం అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. రీజనల్ నైపుణ్యాభివృద్ధి అధికారి రోహిణి మాట్లాడుతూ ఎపిఎస్ఎస్ డిసి శిక్షణా మరియు జాబ్ మేళా అవకాశాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గాయత్రీ డిగ్రీ కళాశాల చైర్మన్ మణికుమార్ మాట్లాడుతూ ఇలాంటి మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం ఇది మొదటి సారని ఇలాంటి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి సహకారంతో మరిన్ని నిర్వహించడానికి సిద్దంగా ఉన్నామని, ఇలాంటి అవకాశాలని నిరుద్యోగ యువత అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలు అదిరోహించాలన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు. సాయికుమార్ మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళాలు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని రాబోయే రోజుల్లో నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహిస్తాయని అన్నారు.

అంగన్వాడీల సమస్యలపై తహశీల్దార్‌కి వినతి

విశాలాంధ్ర - సీతంపేట : ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 4వ రోజు నిరవధిక సమ్మె సందర్భంగా సీతంపేట ప్రాజెక్టు కమిటి సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహశీల్దార్ నరసింహమూర్తికు ఇవ్వడం జరిగింది. ఈ క్రింద డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తిసుకు వెళ్లితగు పరిష్కారం చూపుతారని ప్రాజెక్టు కమిటీ కోరుతుందని, తెలంగాణ రాష్ట్రం కంటే ఏపీలో అంగన్వాడీ కార్యకర్తలకు జీతాలను పెంచి ఇవ్వాలని, అదేవిధంగా రిటైర్మెంట్ 62 సంవత్సరాలు పెంచి బెనిఫిట్స్ అన్ని ఇవ్వాలని, అంగన్వాడీలు విధుల్లో ఉంటూ మరణించినట్లయితే ఆ ఉద్యోగాన్ని తమ కుటుంబ సభ్యులకి ఇవ్వాలని కోరారు. అధ్యక్ష కార్యదర్శులు ఎ.పార్వతి, ఎ.దర్శమి, సిఐటియు మండల కార్యదర్శి ఎం.కాంతా రావు, ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ సభ్యులు, ఎ.అంజలి ఈశ్వరి, అరుణ కుమారి తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే

సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత మన వైఎస్సార్సీపీ ప్రభుత్వానిది అయితే.. ప్రజలకు ముఖం చూపించలేక ఎన్నికల మేనిఫెస్టోను వెబ్సైట్ నుండి తీసేసిన ప్రభుత్వం గత తెలుగుదేశం అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆరోపించారు. ఎస్.కోట మండలం, తిమిడి సచివాలయం వద్ద 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ సీఎంగా జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కడుబండి 26 కోట్ల 06 లక్షల 66 వేల 464 రూపాయల విలువగల సంక్షేమ పథకాల బోర్డును శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం జగన్ మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎందుకు అవసరమో వాలంటీర్లు, గృహసారధులు, గ్రామస్థులకు ఎమ్మెల్యే కడుబండి వివరించిన అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, పోతనపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, స్థానిక సర్పంచ్ ఒబ్బిన త్రినాధమ్మ, ఎంపీటీసీ పడాల ధర్మారావు, వని బంగారునాయుడు, తలారి అనంత్, వెంకటరమణపేట ఆవాల కృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో సేఫ్ ఆన్ రోడ్ ప్రోగ్రాం

రోడ్డుపై భద్రత అనే అంశంపై' పైఅవగాహన సదస్సు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రతి నెలా నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా రోడ్ ఆన్ సేఫ్ అను నినాదంతో విద్యార్థులకు రోడ్డుపై భద్రత తో వ్యవహరించడం పట్ల అవగాహన కార్యక్రమంస్థానిక.రింగ్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించడం జరిగిందని ఇలాంటి కార్యక్రమాలు ప్రతి విద్యార్థిలో అవగాహన పెంపొందించాలనేఉద్దేశంచాలా మంచిదని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైతన్య పాఠశాలల ప్రాంతీయ సంచాలకులు వి. శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రతినెలా విద్యార్థులకు అత్యంత ఉపయుక్తమైన కార్యక్రమాలను శ్రీ చైతన్య విద్యాసంస్థ నిర్వహిస్తున్నదని అందులో భాగంగానే 'సేఫ్ ఆన్ రోడ్' కార్యక్రమం ద్వారా కొంతమందికి ప్రయాణం చేయడంలో మేలుకువలు స్థితిగతులను తెలియ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ వర్గం, డీన్లు సత్యనారాయణ, సూర్య చంద్ర విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పుణ్యగిరి హుండీ ఆదాయం రూ.3,24,307/-

విశాలాంధ్ర - శృంగవరపుకోట : కార్తీక మాసంలో ఎస్.కోట పుణ్యగిరి కొండమీద గల శ్రీఉమాకోటి లింగేశ్వర స్వామి వారి ఆలయ ఆదాయం రూ.3,24,307/-లు వచ్చిందని పుణ్యగిరి ఆలయ ఈఓ కె.నాగేంద్ర, సన్యాసేశ్వర స్వామి ఆలయ ఈఓ కీర్తి ఆది నారాయణ తదితరులు వెల్లడించారు. పుణ్యగిరి శివాలయం వద్ద ట్రస్టు బోర్డు చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, ధర్మకర్తలు సమక్షంలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, విజయనగరంకి చెందిన శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం మన్యం జిల్లా : గుమ్మలక్ష్మీపురం : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి ఉద్యోగులు చేపడుతున్న సమ్మె కార్యక్రమం నాల్గవ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా శుక్రవారం గుమ్మలక్ష్మీపురంలో అంగన్వాడీలు సమ్మె శిబిరం వద్ద నల్ల చీరలు ధరించి, కళ్లకు గంతలు కొట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ మండల కార్యదర్శి వై కస్తూరి మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని, మినీ సెంటర్‌లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబాలలో ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోలక అవినాష్, సిఐటియు మండల కార్యదర్శి కే గౌ.రీశ్వరరావు, నాయకులు పువ్వల మోహన్‌రావు, యూనియన్ అధ్యక్షురాలు సత్యవతి పాల్గొన్నారు.

మండలస్థాయి వైజ్ఞానిక పోటీలు నిర్వహణ

విశాలాంధ్ర - సీతానగరం : మండలం లోని మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి వైజ్ఞానిక పోటీలు శుక్రవారం నిర్వహించారు. పోటీలను మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు ప్రారంభం చేశారు. పలు పాటశాలలకు చెందిన విద్యార్థులు పలు ప్రాజెక్టులు తీసుకొని విచ్చేసి ప్రదర్శన చేశారు. గ్రూపు ప్రాజెక్టులు, వ్యక్తిగత ప్రాజెక్టులు, ఉపాధ్యాయ ప్రాజెక్టులు తీసుకొని రాగా, అందులో మంచి ప్రాజెక్టులు తెచ్చివారిని జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలకు ఎంపిక చేశారు.ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు జి.సూరిదేముడు, మువ్వల వెంకటరమణ, హెచ్ ఎంలు వోలేటి తవిటి నాయుడు, మీసాల సన్యాసి నాయుడు తదితర హెచ్‌ఎంలు, సైన్స్ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అమరజీవి పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతి సందర్భంగా శ్రీ అమరజీవి ఫౌండేషన్ మరియు అమరజీవి పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఆలవెల్లి శేఖర్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం సాధించడానికి 56 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలను ధార పోసిన గొప్ప దార్శనికుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి సముద్రాల నాగరాజు, కోశాధికారి డిమ్స్ రాజు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కందుల సంతోష్, గుంపిన నారాయణరావు, మాచర్ల చంద్రశేఖర్ గుప్తా, విజ్జపు శ్రీనివాసరావు, ఏ.కె.కుమార్, మండవిల్లి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నకు అవకాశం కల్పించాలి : ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన భేషుగ్గా ఉందని, మరో సారి ముఖ్య మంత్రిగా జగనన్నకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పిలుపునిచ్చారు. సీఎం జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలని దృఢమైన సంకల్పముతో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చేస్తున్న జయహో జగనన్న పాదయాత్రలో భాగముగా శుక్రవారం అనగా 38వ రోజు గూడూరు దగ్గర చెన్నూరు గ్రామంలో గల కాటాలమ్మ తల్లి ఆలయ కళ్యాణ మండపం వద్ద నుండి నాయకులు, అభిమానులతో కలిసి ఎమ్మెల్సీ రఘురాజు పాదయాత్ర ప్రారంభించారు. కాగా ఎమ్మెల్సీ రఘురాజుని గూడూరు మాజీ కౌన్సిలర్ సురేష్ రెడ్డి, నాయకులు నాగసూర్య గిరి, ముని తదితరులు కలిసి సంఘీభావం తెలియజేసి పాదయాత్రలో పాల్గొన్నారు.

ధాన్యం అమ్ముటకు రైతులు రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : జిల్లాలో రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకొనుటకు, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందుటకు రైతుభరోసా కేంద్రాలను సంప్రదించాలని జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి, నీటిపారుదల సలహా మండలిల సమావేశాలు కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింటు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు వరి పంట వేసి ఇక్రాప్ చేసిన మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. వరి కొనుగోలు కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లులకు సరఫరా చేయడం జరుగుతుందని, రైతులకు, మిల్లర్లకు మధ్య ఎటువంటి సంబంధం ఉండదని, మొత్తం కస్టోడియన్ భాధ్యత వహిస్తారని, ఎవరైనా మిల్లర్లు రైతులను సంప్రదించాలని కోరితే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 185 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వంట నూర్చుకొని అమ్మకంనకు సిద్దంగా ఉన్న రైతులు రైతుభరోసా కేంద్రాలలో సంప్రదించాలన్నారు. తూకంలో ఎటువంటి తరుగుకు అవకాశం లేదని, ఎక్కువ పంట తూకం వేసినా, మిల్లులనుండి తూకం, నాణ్యత విషయంలో సంప్రదించినా రైతులు సంబందిత అధికారుల దృష్టికి తీసుకు వస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వాకాడ నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని రైతులకు ఎటువంటి యిబ్బందులు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. గత సంవత్సరం ఎదురైన లోటుపాట్లు అధిగమించి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలలో రెవిన్యూ, వ్యవసాయ అధికార్లు తనిఖీలు నిర్వహించాలన్నారు. తుఫాను కారణంగా పాడైన ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలులో రైతులకు, మిల్లర్లకు మధ్య ఎటువంటి సంబంధం లేకుండా చూడాలన్నారు. తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు భీమా అందించుటకు 1753 పంటకోత ప్రయోగాలు నిర్వహించినట్లు తెలిపారు. పంట నష్టాన్ని రైతులకు సంక్రాంతి పండుగకు ముందుగానే ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించడం జరుగు తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన అధికారి కెఎస్ వరప్రసాద్, జిల్లా సహకార అధికారి బి.సన్యాసి నాయుడు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి.తిరుపతయ్య, ఇతర అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి వస్తే మరింత మెరుగైన సంక్షేమ పథకాలు

టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : టీడీపీ అధికారంలోకి వస్తే మరింత మెరుగైన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తామని నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి అన్నారు. ఎస్.కోట మండలం, పెదఖండేపల్లి యాళ్లపేట గ్రామంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి హాజరయ్యారు. టీడీపీ ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో క్లస్టర్ ఇన్చార్జ్ యూనిట్ ఇంఛార్జ్ ఇందుకూరి శ్రీనురాజు, తుర్పాటి ఆదిబాబు సారథ్యంలో టీడీపీ నాయకులు గురువారం రాత్రి ఇంటింటికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు మినీ మేనిఫెస్టో పథకాల గురించి వివరించారు. ఇంకా రెండు రోజులు మాత్రమే గడువు ఉంది. కావున పట్టణంలో ఉన్న ప్రతీ క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్ల పరిధిలో ఉన్న ఓటరు జాబితాలను పరిశీలించి దొంగ ఓట్లను గుర్తించాలని, టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తే, వాటిని మరల చేర్పించాలని సూచించారు. త్వరగా కొత్త ఓట్లపైన ప్రత్యేకంగా దృష్టి సారించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే లలితకుమారి సూచించారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జీ.ఎస్.నాయుడు, జెడ్పిటిసి అభ్యర్ది బీసెట్టి అరుణ, పెదఖండేపల్లి అప్పలనాయుడు, బోనంగి జ్యోతి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

ఉజ్వల యోజన పథకం ద్వారా మహిళలకు ఆర్థిక, ఆరోగ్య స్వావలంబన

బీజేపీ నియోజకవర్గ నాయకులు ప్రసాద్, సూర్యారావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఆర్థిక స్తోమత లేక కట్టెల పొయ్యలపై వంటలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా అందజేస్తున్న గ్యాస్ స్టవ్ కనెక్షన్లు వలన ఆర్థిక, ఆరోగ్య స్వావలంబన చేకూరుతుందని బీజేపీ నియోజకవర్గ నాయకులు యలమంచిలి ప్రసాద్, డి.సూర్యారావు అన్నారు. మండలం లోని కొత్తూరు, ఎస్.కోట సీతంపేటకు చెందిన పదిమంది పేద మహిళలకు ఎస్.కోట భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఉచిత గ్యాస్ కనెక్షన్లను బీజేపీ నేతల చేతులమీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉచిత గ్యాస్ కనెక్షన్లు పొందిన మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేయడంతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ వై. ప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద మహిళల వంటింటి కష్టాలను తీర్చడం కోసం ఈ పథకాన్ని తెచ్చారన్నారు. బిజెపి మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి డి.సూర్యారావు మాట్లాడుతూ దేశంలో ఉన్న 9.6 కోట్ల మంది మహిళలకు ఈ పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించారని, అలాగే ఇంకా మిగిలి ఉన్న పేద మహిళల కోసం 75 లక్షల ఉచిత కనెక్షన్లు ఈ మధ్యకాలంలో మంజూరు చేశారన్నారు. దానిలో భాగంగానే ఇప్పుడు ఎస్.కోటలో ఉన్న గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు పేద మహిళలకు అందించడం జరుగుతోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎస్.కోట మండల ప్రధాన కార్యదర్శి పదాల రవి, మండల కార్యదర్శి కే.కృష్ణ, ఉపాధ్యక్షులు జి.బంగారు నాయుడు పాల్గొన్నారు.

నేడు బానాదిలో గౌరీ పరమేశ్వరుల నిమజ్జన మహోత్సవం

విశాలాంధ్ర - వేపాడ : నేడు అనగా శనివారం బానాది గ్రామంలో కొలువుదీరిన శ్రీ శ్రీ గౌరీ పరమేశ్వరుల నిమజ్జన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ కర్రీ యశోద ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం 5గంటల నుండి గౌరీ పరమేశ్వరులకు ధూప దీప నైవేద్యములతో పూజా కార్యక్రమం నిర్వహించడంతో పాటు రాత్రి 9 గంటల నుండి గ్రామంలో శివ లక్ష్మీ ఈవెంట్ గాజువాక గ్రూప్ చే డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం అలాగే పల్సర్ బైకు రమణ బృందంచే,రేలా రేలా కార్యక్రమాలతో పాటు,ఎల్.కోట మండలం ఎర్ని మాంబ కోలాటంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుపబడును. అలాగే ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు,డిసిసిబి చైర్మన్ వి.వి చిన రామునాయుడు. ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జడ్పీటీసీ ఏస్. అప్పారావు హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొవాలని ఆమె కోరారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు అనుసరణీయం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు అనుసరణీయమని మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి అమరులైన గొప్ప వ్యక్తి ఆయన అని కొనియాడారు. గాంధీ మహాత్ముని ఆశయాలకు భద్దుడై, ఆయన శిష్యునిగా మారి అహింస, దళిత జనోద్ధరణకు జీవితాంతం ఎనలేని సేవలను అందించారన్నారు. శానిటరీ ఇంజనీర్ గా విద్యాభ్యాసం చేసి రైల్వే శాఖలో ఉద్యోగం చేసినప్పటికీ దేశ ప్రజల పట్ల మక్కువతో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. ఆంధ్ర ప్రజలకు విముక్తి కలిగించేందుకు చివరకు ప్రాణాలను సైతం విడిచిపెట్టిన మహా త్యాగశీలి ఆయన అని శ్లాఘించారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నంతవరకు పొట్టి శ్రీరాములను స్మరించుకోవలసిన అవసరం ఆంధ్రులుగా మనపై ఎంతైనా ఉందన్నారు. ఆ మహనీయుని అడుగుజాడల్లో మంచి మార్గం వైపు నడుచుకోవాలని ముఖ్యంగా యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, డిప్యూటీ మేయర్ ముచ్చు లయా యాదవ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగో రోజు కొనసాగిన అంగన్వాడీల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర - సీతానగరం : అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని తదితర డిమాండ్లతో సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు, సహాయకుల సిబ్బంది నాలుగో రోజు కూడా నిర్వహించారు. అంతా పాల్గొని నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పాటి శ్రీనివాస రావు, సీపీఎం నాయకులు రెడ్డి ఈశ్వరరావులు వారితో కలసి నిరసనలో కూర్చొని అంగన్వాడి సిబ్బంది సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.గతంలో హామీ ఇచ్చారని, నేడు మరచారని తెలిపారు. ఇచ్చిన మాటను సీఎం వైఎస్ జగన్ నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జి.వెంకటరమణ, అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు వెన్నెల రామలక్ష్మి, మరడ సత్యవతి, లక్ష్మి,సునీత, శైలజ,రెడ్డి ఈశ్వర రావుతదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని అంగన్వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు గ్రామ వాలంటీర్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ప్రసాద్, ఐసిడిఎస్ పిఓ సుగుణ, సూపర్ వైజర్ పూర్ణిమాలు చెప్పారు. మరో వైపు తాము సమ్మెలో ఉండగాఅంగన్వాడి కేంద్రాల తాళాలను పగలగొట్టి కేంద్రాలను నిర్వహిస్తున్న తీరుపట్ల అంగన్వాడి కార్యకర్తలు,నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలు ఆయన గౌరవాన్ని తగ్గించే విధంగా ఉన్నాయని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం స్థానిక అశోక్ బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ భవిష్యత్తు కోసం బొత్స భయపడాల్సిన అవసరం లేదన్నారు. తెలుగు భాష ఉన్నంత వరకూ తెలుగు దేశం పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. వైసీపీలా టీడీపీ కాదని చెప్పారు. బెయిలు రద్దయి జగన్ తిరిగి జైలుకు వెళ్తే.. ఆ పార్టీలో ఒక్కరూ ఉండరని, మిగిలిన వైసీపీని కాంగ్రెస్ లో విలీనం చేస్తారని విమర్శించారు. ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొన్న తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని వెల్లడించారు. "42 సీట్లను మార్చిన తర్వాత బొత్స సమర్థించుకోవడం తగదు.. అసలు సీట్లు మార్చాల్సిన అవసరం ఏం వచ్చింది. మీరు పెట్టిన ఎమ్మెల్యేలు ప్రజల వద్ద నుంచి డబ్బులు దోచేస్తున్నారని నివేదిక రావడం వల్లే మారుస్తున్నార"ని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెలివైనవారని, ఈ ఎమ్మెల్యేల వెనక ఉన్న అసలు అవినీతిపరుడు జగన్ అన్న విషయం అందరికీ తెలుసునని ఆరోపించారు. వీరు తీసుకున్న మద్యం పాలసీ వల్ల ప్రజల్లో పరివర్తన తీసుకొస్తున్నారనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మద్యం ధరలు పెంచి కొన్ని వర్గాల వారిని అప్పులపాలు చేస్తున్నది నిజం కాదా?.. వైసీపీ ఇచ్చిన మద్యపాన నిషేధం హామీ ఏమైందని ప్రశ్నించారు.

డీఎల్‌పీఓ సందర్శన

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని గ్రామ పంచాయతీలో పి ఎఫ్ ఎం ఎస్ బిల్లులు నమోదు వేగవంతంగా పూర్తిచేయాలని డివిజనల్ గ్రామ పంచాయతీ అధికారి నాగభూషణరావు కోరారు.శుక్రవారం ఆయన ఎంపిడిఓ కార్యాలయంను సందర్శన చేశారు. గ్రామ పంచాయతీలలో ఇంటి పన్నులు వసూలు తదితర అంశాలపై చర్చించారు.